www.quicktodaynews.com
RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.
తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476
క్విక్ టుడే తెలుగు దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 163 | సోమవారం, మార్చి 04 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## డీకే అరుణ వర్సెస్ జితేందర్ రెడ్డి

### పాలమూరు నుంచి

# పోటీ చేసేది ఎవరు?

### బీజేపీ అభ్యర్థి టికెట్‌పై ఉత్కంఠ




**మహబూబ్ నగర్, క్విక్ టుడే :** పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతున్నా కొద్దీ పాలమూరు పార్లమెంట్ నుంచి పోటీ చేసే బీజేపీ అభ్యర్థిగా ఎవరు అనే అంశంపై ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా రసవత్తర చర్చలకు తెరలేపుతోంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు వంశీచంద్‌రెడ్డి పేరు ఇప్పటికే ఖరారు కావడంతో ఇప్పుడు అందరి దృష్టి బీజేపీపై పడింది. బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎవరు రంగంలో ఉండనున్నారనే అంశం కన్నా అభ్యర్థి పైననే చర్చలు ఎక్కువగా సాగుతున్నాయి. ఈ ఎన్నికల్లో ఎలాగైనా టికెట్ దక్కించుకుని ఎన్నికల పోరులో నిలవాలని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, జాతీయ కార్యవర్గ సభ్యుడు జితేందర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కోశాధికారి శాంతకుమార్ ఆశిస్తున్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయి నేతలతో ఉన్న పరిచయాలతో టిక్కెట్ సాధించుకోవాలని ఎత్తులకు పైఎత్తులు వేసుకుంటున్నారు. ప్రజలకు చేరువ

మిగతా 2లో...

### పదేండ్ల తర్వాత పేదోళ్ల కండ్లలో

# ఆనందం చూస్తున్నాం

- యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల పోస్టర్ ను విడుదల చేసిన మంత్రి కోమటిరెడ్డి
- గృహజ్యోతి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమాన్ని వివరించిన వెంకటరెడ్డి
- నల్లగొండ జిల్లాలో గృహ జ్యోతి లబ్ధిదారులు 1 లక్ష 82 వేలు
- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను 90 రోజుల్లోనే అమలు చేస్తున్నాం
- మార్చి 11 నుండి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వనున్నాం
- బైక్ పై నల్లగొండ పట్టణంలో వివిధ కార్యక్రమాలకు హాజరు
- మంత్రి నల్లగొండ పర్యటనతో కాంగ్రెస్ క్యాడర్ లో జోష్




**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి3 (క్విక్ టుడే) :** "కాంగ్రెస్ గృహజ్యోతి ఫేమస్ – కేసిఆర్ 24 గంటల కరెంట్ బోగస్" అని రాష్ట్ర రోడ్డు భవ నాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిఅన్నారు. ఆదివారం నల్లగొండ నియోజకవర్గంలోని పర్యటించి, నల్లగొండ పట్టణం, తిప్పర్తి, కనగల్ మండలాల్లో

మిగతా 4లో...

### రైతులకు శుభవార్త చెప్పిన

# రేవంత్

### – పది రోజుల్లో రైతుబంధు పూర్తి చేయాలని ఆదేశం



**హైదరాబాద్, క్విక్ టుడే :** సీఎం రేవంత్ రెడ్డి రైతులకు శుభవార్త చెప్పారు. రైతు బంధు పంపిణీ పది రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు నాలుగు ఎకరాల లోపు వారికి రైతు బంధు సాయం పంపిణీ పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు. మిగతా వారికి కూడా వారం నుంచి పది రోజుల్లో జమ చేస్తామని వివరించారు. లోక్ సభ ఎన్నికల కోడ్ వచ్చేలోగా కచ్చితంగా పంపిణీ పూర్తి చేయాలని రేవంత్ రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు. రైతు బంధు కోసం మరో రూ.3,500 కోట్లు

మిగతా 2లో...



### ఒంటిపూట బడులు, వేసవి సెలవుల పై ప్రభుత్వ నిర్ణయం..!!

**హైదరాబాద్, క్విక్ టుడే :** తెలంగాణ ప్రభుత్వం ఒంటిపూట బడులపై కీలక నిర్ణయం తీసుకుంది. క్రమంగా ఎండలు పెరుగుతున్న వేళ ఈ నిర్ణయం తీసుకుంది. మార్చి 15వ తేదీ నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ స్కూళ్లకు ఒంటి పూట బడులు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఈ రోజుల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఒంటిపూట బడులు

మిగతా 2లో...

### రాష్ట్రంలో భానుడి

# ప్రతాపం..

#### రానున్న 5 రోజులు పెరగనున్న ఉష్ణోగ్రతలు




తెలంగా ణలో వచ్చే ఐదు రోజు లు భానుడు తన ప్రతా పాన్ని చూపించనున్నట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు.

వివరాలు 4లో

### తెలంగాణలో

# 'కల్లు బార్లు'



వివరాలు 4లో

# నెలకు రూ. 77 కోట్లే

### – ప్రభుత్వానికి ఖర్చు

- రూ.500 గ్యాస్ సిలిండర్ సబ్సిడీపై ప్రభుత్వంపై భారం
- మూడేళ్ల వినియోగం ఆధారంగా గరిష్టంగా 8 సిలిండర్లు



**హైదరాబాద్, క్విక్ టుడే :** రాష్ట్ర ప్రభుత్వం 'మహాలక్ష్మి' పథకంలో భాగంగా రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకానికి ఈ నెల 27న జీవో విడుదల చేసిన సంగతి తెలిసిందే. సబ్సిడీ గ్యాస్ పథకానికి అర్హుల జాబితా రూపొందించిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ.. ఏడాదికి ఎవరికి ఎన్ని సిలిండర్లు ఇవ్వాలన్న దానిపై లెక్కలు సిద్ధం చేసింది. రూ.500 గ్యాస్ సిలిండర్ పథకానికి అర్హులైన వారి మూడేళ్ల వినియోగాన్ని పరిగణనలోకి తీసుకుంది. ఈ మేరకు ఏటా ఇవ్వాల్సిన గరిష్ట సిలిండర్ల సంఖ్య ఎనిమిదిగా తేల్చింది. ఈ పథకానికి తొలుత 39.78 లక్షల మందిని అర్హులుగా తేల్చగా.. తర్వాత ఆ సంఖ్య 39.50 లక్షలకు తగ్గింది.

మిగతా 2లో...



### కాంగ్రెస్‌పై వ్యతిరేకత.. బీజేపీతోనే పోటీ

#### ఎంపీ అభ్యర్థుల ఎంపికపై కేసీఆర్ కీలక వ్యాఖ్యలు

వివరాలు 4లో

### ఆగని రైతు నిరసనలు

#### మార్చి 6న ఢిల్లీ చలో, 10న దేశ వ్యాప్త రైల్ రోకోకు పిలుపు

మద్దతు ధర సహా పలు డిమాండ్ల సాధన కోసం రైతు సంఘాలు తమ నిరసనలను కొనసాగిస్తున్నాయి.

వివరాలు 4లో

### నేడు తెలంగాణకు

# ప్రధాని మోడీ

#### - ఆ జిల్లాల్లో వేల కోట్ల అభివృద్ధి పనులు



**న్యూఢిల్లీ:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రెండు రోజుల పర్యటన కోసం తెలంగాణకు రానున్నారు. ప్రధాని పర్యటనకు సంబంధించి బీజేపీ షెడ్యూల్ విడుదల చేసింది. సోమవారం ఉదయం తెలంగాణలో అడుగుపెట్టనున్నారు ప్రధాని మోడీ. సోమవారం ఉదయం 10.30 నుంచి 11 గంటల వరకు ఆదిలాబాద్‌లో పలు కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. సోమవారం ఉదయం 11.15 గంటల నుంచి 12 గంటల వరకు బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. మధ్యాహ్నం తమిళనాడుకు వెళ్లి.. తిరిగి రాత్రికి హైదరాబాద్ చేరుకుంటారు. సోమవారం రాత్రి రాజ్‌భవన్‌లో బస చేస్తారు ప్రధాని మోడీ. మార్చి 5న సంగారెడ్డిలో ప్రధాని మోడీ పర్యటిస్తారు. మంగళవారం ఉదయం 10 గంటలకు రాజ్‌భవన్ నుంచి మోడీ బయల్దేరతారు. ఏపీ ఎన్నికలపై ప్రశాంత్ కిషోర్ సంచలన వ్యాఖ్యలు: మంత్రి

మిగతా 2లో...

(మొదటి పేజీ తరువాయి)

## గ్యాస్ భారం.. నెలకు రూ. 77 కోట్లే

ఇది మరింత తగ్గవచ్చని అధికార వర్గాల సమాచారం. అర్హులైన వారిలో దాదాపు 9.10 లక్షల మంది అత్యధికంగా ఏటా 8 గ్యాస్ సిలిండర్లు చొప్పున వినియోగిస్తారని అధికారులు లెక్కలు తేల్చారు. దీంతో ఈ పథకం కింద సబ్సిడీపై ఇవ్వబోయే సిలిండర్ల సంఖ్య ఏడాదికి ఎనిమిదిగా నిర్ధారించారు. మొత్తంగా ప్రభుత్వం భరించాల్సిన సబ్సిడీ నెలకు రూ.71.27 కోట్లు, ఏడాదికి రూ.855.2 కోట్లుగా తేలింది. ఇందులో ఉజ్వల కనెక్షన్ వినియోగదారులకు రూ.38.57 కోట్లు, సాధారణ గ్యాస్ కనెక్షన్ దారులకు రూ.816.65 కోట్లు అవుతుందని అంచనా వేశారు. రాష్ట్రంలో 11.58 లక్షల మంది ఉజ్వల గ్యాస్ కనెక్షన్ దారులు ఉన్నా.. సబ్సిడీ సిలిండర్ కోసం 5.89 లక్షల మంది మాత్రమే అప్లై చేసుకున్నారు. అయితే, ఉజ్వల గ్యాస్ కనెక్షన్ పై కేంద్రం ప్రతి సిలిండర్ కు రూ.340 సబ్సిడి ఇస్తుండడంతో వీటిపై రాష్ట్ర ప్రభుత్వం రూ.155 చొప్పున రాయితీ ఇస్తే సరిపోతుంది. కాగా, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మూడేళ్ల గ్యాస్ వాడకం లెక్కలు తీయగా.. కొందరు అతి తక్కువ గ్యాస్ వినియోగిస్తుంటే మరికొందరు అసలు గ్యాస్ వాడడం లేదని తేలింది. గత మూడేళ్లలో సిలిండర్ ను ఒక్కసారి కూడా తీసుకోని వినియోగదారుల సంఖ్య 1,10,706గా ఉంది. వీరిలో సాధారణ కనెక్షన్ దారులు 92,633 మంది కాగా, ఉజ్వల గ్యాస్ కనెక్షన్ ఉన్న వారు 18,073 మందిగా ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని ప్రకటించిన నేపథ్యంలో సాధారణ ప్రజలతో పాటు ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు ఉన్న వారిని కూడా మహాలక్ష్మి పథకం కిందకు తీసుకువస్తున్నారు. అయితే, పథకం లబ్ధిదారులు గ్యాస్ సిలిండర్ తీసుకున్నప్పుడు పూర్తి ధర చెల్లించాల్సిందేనని పౌర సరఫరాల శాఖ స్పష్టం చేసింది.

ఆ తర్వాత రూ.500 అదనంగా చెల్లించిన ధరను ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా రీయింబర్స్ చేయనున్నట్లు తెలుస్తోంది. ఇందులో కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం చెల్లిస్తోన్న రూ.40 రాయితీని కూడా పరిగణనలోకి తీసుకోనున్నట్లు సమాచారం. హైదరాబాద్ లో సిలిండర్ ధర రూ.955 ఉంటే.. వినియోగదారుడు చెల్లించాల్సిన రూ.500, కేంద్ర రాయితీ రూ.40 పోనూ మిగతా రూ.415ని రాష్ట్ర ప్రభుత్వం రాయితీగా బ్యాంక్ ఖాతాలో జమ చేస్తుందని తెలుస్తోంది.

## డీకే అరుణ వర్సెస్ జితేందర్ రెడ్డి

అయ్యేందుకు డీకే అరుణ, జితేందర్ రెడ్డి, శాంత కుమార్ ప్రయత్నాలు సాగిస్తున్నారు. రెండు నెలలుగా ఆయా నియోజకవర్గాలలో పర్యటనలు చేసి పార్టీ క్యాడర్‌ను బలోపేతం చేయడంతో పాటు.. పలు కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీ ఆదేశాల మేరకు ప్రారంభించిన బస్సుయాత్రలో ముగ్గురూ పాల్గొంటున్నారు.టికెట్ ఎవరికి వస్తుందనే అంశంలో పార్టీ శ్రేణులు అంచనాకు రాలేకపోతున్నారు. డీకే అరుణ గత పార్లమెంట్ ఎన్నికలలో పోటీ చేసి గణనీయమైన సంఖ్యలో ఓట్లను సాధించారు. ఈసారి ఎన్నికల్లో తనకు గెలిచే అవకాశాలుంటాయని గట్టిగా చెబుతున్నారు. ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు జితేందర్ రెడ్డి మాత్రం ఎన్నికలలో టికెట్ తనకు వచ్చే ఎన్నికల్లో ఇవ్వాలన్న ఒప్పందంతోనే చేరిన విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లోనూ మహబూబ్‌నగర్ అసెంబ్లీ స్థానం నుంచి తన కుమారుడిని పోటీలో ఉంచానని, ఇప్పుడు తనకు తప్పనిసరిగా అవకాశం ఇవ్వాలని అధిష్టానంపై ఒత్తిడి చేస్తున్నట్లు తెలుస్తోంది. ఏ విషయం చెప్పకపోవడంతో అసంతృప్తికి గురై ఆయన ట్వీట్లు పెడుతున్నారు. టికెట్ ఎవరికి ఇవ్వాలనే అంశం అధిష్టానానికి తలనొప్పిగా మారే అవకాశం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. కాగా, అభ్యర్థి ఎవరనే అనే అంశం తేలడానికి మరో వారం, పది రోజులు పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. టిక్కెట్ కోసం పోటీ పడుతున్న వారంతా బలమైన నేతలు కావడంతో హైకమాండ్ కూడా రిస్క్ తీసుకోవాలని అనుకోవడం లేదు.

## రైతులకు శుభవార్త చెప్పిన రేవంత్..

అవసరం అవుతాయని ఈ సందర్భంగా అధికారులు రేవంత్ దృష్టికి తీసుకెళ్లారు. నిధులు విడుదల చేస్తామని.. ఆ వెంటనే పంపిణీ కూడా పూర్తి చేయాలని సీఎం చెప్పారు. కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు రైతు భరోసా పథకం తీసుకొస్తామని హామీ ఇచ్చింది. ఈ పథకం కింద సంవత్సరానికి ఎకరానికి రూ.15 వేలు అందించనున్నారు. అంతే కాదు కౌలు రైతులకు కూడా సాయం చేయనున్నారు. రైతు కూలీలకు కూడా సాయం చేస్తామని హామీ ఇచ్చారు. వచ్చే వానకాలం నుంచి రైతు భరోసా పథకం అమలు చేసే అవకాశం కనిపిస్తోంది. ఇందుకోసం ఆర్థిక శాఖ కసరత్తు చేస్తోంది. అయితే ఆర్థికంగా ఉన్నవారికి రైతు భరోసా అవసరం లేదని చాలా మంది చెబుతున్నారు. ఇప్పటి వరకు సినీ నటులుకు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఆదాయం పన్ను చెల్లించేవారికి రైతు బంధు వచ్చేది. వీరికి రైతు భరోసా నిలిపివేయాలని డిమాండ్ ఉంది. ఉద్యోగులకు షాకిచ్చిన పోలీసులు రైతు భరోసా ఐదు నుంచి పదేకరాల లోపు ఉన్నవారికే ఇచ్చే అవకాశం ఉంది. గతేడాది వానాకాలంలో 68.99 లక్షల మందికి రైతుబంధు సాయం అందింది. వీరిలో ఎకరాలోపు భూమి ఉన్న రైతులే అత్యధికంగా 22.55 లక్షల మంది ఉన్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఎకరా నుంచి రెండెకరాల వరకు భూమి ఉన్న రైతుల సంఖ్య 16.98 లక్షలుగా ఉంది. ఐదెకరాల లోపు భూమి ఉన్న రైతుల సంఖ్య 62.34 లక్షలుకాగా.. వీరందరికీ కలిపి సుమారు కోటి ఎకరాల భూమి ఉంది.

## ఒంటిపూట బడులు,

కొనసాగుతాయి. అయితే.. 10వ తరగతి పరీక్షలు జరిగే స్కూళ్లలో మాత్రం మధ్యాహ్నం క్లాసులు నిర్వహిస్తారు.ఒంటిపూట బడులతో పాటుగా వేసవి సెలవుల పైన స్పష్టత వచ్చింది. పదో తరగతి పరీక్షలకు కేంద్రాలున్న పాఠశాలల్లో మాత్రం మధ్యాహ్నం నుంచి పూట బడులను నిర్వహిస్తారని విద్యాశాఖ పేర్కొంది. ఈ స్కూళ్లలో ముందుగా మధ్యాహ్నం భోజనం అందజేసి.. ఆ తర్వాత తరగతులు కొనసాగించనున్నారు.10వ తరగతి పరీక్షలు ముగిసిన తర్వాత..యథావిధిగా ఉదయం పూట తరగతులు నిర్వహించాలని విద్యా శాఖ అన్ని పాఠశాలలకు అదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది.ఏప్రిల్ 24న ప్రస్తుత విద్యా సంవత్సరానికి చివరి పని దినంగా పేర్కొన్నారు. ఏప్రిల్ 25 నుంచి జూన్ 11వ తేదీ వరకు వేసవి సెలవులు ప్రకటించనున్నారు. తిరిగి 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పాఠశాలలు జూన్ 12న ప్రారంభం కానున్నాయి. వేసవి సెలవుల పైన ప్రభుత్వం అధికారికంగా ప్రకటన చేయనుంది. గతం కంటే ఈ సారి వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. పలు ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో, ప్రభుత్వం పాఠశాలల్లో ఒంటిపూట బడుల నిర్వహణ పైన నిర్ణయం ప్రకటించింది.

## నేడు తెలంగాణకు ప్రధాని మోడీ:

చురకలుఏపీ ఎన్నికలపై ప్రశాంత్ కిషోర్ సంచలన వ్యాఖ్యలు: మంత్రి చురకలుమంగళవారం ఉదయం 10.45 గంటల నుంచి 11.15 గంటల వరకు వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు ప్రధాని మోడీ. 11.30 నుంచి 12.15 వరకు బీజేపీ బహిరంగ సభలో ప్రధాని మోడీ పాల్గొని ప్రసంగిస్తారు. తెలంగాణ పర్యటన తర్వాత ఒడిశాకు వెళ్లనున్నారు ప్రధాని మోడీ. కాగా, రాష్ట్రంలో మొత్తం 15,718 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు ప్రధాని మోడీ.ప్రధాని మోడీ పర్యటన నేపథ్యంలో ఆయన పర్యటించనున్న ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. భారీ మొత్తంలో పోలీసు బలగాలు మోహరించాయి. అధికారిక కార్యక్రమాలకు, పార్టీ కార్యక్రమాలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారి ప్రధాని మోడీ వస్తుండటంతో ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు రేవంత్ సర్కారు సిద్ధమైంది. రాజకీయంగా భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ.. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రానికి సహకరిస్తామని మంత్రి సీతక్క తెలిపారు.

# ఆపరేషన్ గ్రేటర్ సక్సెస్సేనా..?

### - నాలుగు పార్లమెంట్ స్థానాలపై పొలిటికల్ హీట్

**హైదరాబాద్, క్విక్ టుడే :**

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాలుగు లోక్‌సభ స్థానాలను దక్కించుకునే పొలిటికల్ పార్టీలు దృష్టిసారించాయి. ఇందులో ప్రధానంగా అధికార కాంగ్రెస్ పార్టీ ఎంపీ స్థానాలను హస్తగతం చేసుకునేందుకు పక్కా ప్లాన్‌తో ముందుకు సాగుతోంది. ఈ క్రమంలోనే గత వారం రోజులుగా ఇతర పార్టీల నుంచి నేతలను చాప కింద నీరులా సైలెంట్‌గా కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నారు. గ్రేటర్‌లోని బీఆర్ఎస్ కీలక లీడర్లను ఒక్కొక్కరిగా కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బీఆర్ఎస్ బలంగా ఉందని చెప్పాలి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా 39 స్థానాలు గెలిస్తే.. అందులో 16 స్థానాలు గ్రేటర్ హైదరాబాద్‌లోనివే ఉన్నాయి. తెలంగాణలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 24 అసెంబ్లీ స్థానాల్లో ఏ ఒక్కటీ గెలవకపోవడం కొసమెరుపు. దీంతో రానున్న లోక్‌సభ ఎన్నికల్లో నాలుగు ఎంపీ స్థానాలను గెలుచుకుని కాంగ్రెస్ గ్రేటర్‌పై పట్టు సాధించుకోవాలని చూస్తోంది. హైదరాబాద్, సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గాల తో పాటు మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గంలోని 6 అసెంబ్లీ నియోజకవర్గాలు, చేవెళ్ల లోక్‌సభ స్థానంలోని రెండు అసెంబ్లీ నియోజకవర్గాలు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోకే వస్తాయి. నాలుగు లోక్‌సభ స్థానాలపై రాజకీయ వ్యూహకర్త సునీల్ కనుగోలు టీపీసీసీ అధ్యక్షుడు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక నివేదిక సమర్పించినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. ఈ నివేదికపై రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షితో రేవంత్ రెడ్డి ఇప్పటికే మూడునాలుగు దఫాలుగా చర్చలు జరిపి పక్కా ప్రణాళికను సిద్ధం చేశారు. ఈ ఎన్నికల వ్యూహంలో భాగంగానే జీహెచ్ఎంసీ మాజీ మేయర్లు, బీఆర్ఎస్ నేతలు తీగల కృష్ణారెడ్డి, బొంతు రామ్మోహన్, తీగల అనితారెడ్డిలను కాంగ్రెస్‌లో చేర్చుకోవడంలో రేవంత్ సక్సెస్ అయ్యారు. హైదరాబాద్‌కు చెందిన మరో బీఆర్ఎస్ మహిళా నేత సైతం త్వరలోనే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నట్టు ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్ కేవలం 18.3 శాతం ఓట్లు సాధించి మూడో స్థానంలో నిలిచారు. రేవంత్ పీసీసీ చీఫ్ అయ్యాక జరిగిన గ్రేటర్ ఎన్నికల్లోనూ పెద్దగా ఫలితం రాలేదు. దీనిని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ న్యాయకత్వం కొత్త అభ్యర్థిని బరిలోనిలిపే అవకాశం ఉంది. ఎంపీ సీటుకు సంబంధించి స్పష్టమైన హామీ తర్వాతే బొంతు రామ్మోహన్ కాంగ్రెస్‌లో చేరినట్టు సమాచారం. సికింద్రాబాద్ అభ్యర్థిగా బొంతు రామ్మోహన్ ను ఖరారు చేసినా ఆశ్చర్యం లేదు. జనాభాలో ముస్లిములు 59 శాతం ఉన్న హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి ఎన్నికల బరిలో నిలిపేందుకు ప్రజాధారణ మెండుగా ఉన్న మైనారిటీ నేత కోసం కాంగ్రెస్ కసరత్తు చేస్తుంది. గత లోక్‌సభ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి నియోజకవర్గం నుంచి రేవంత్ రెడ్డి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన విషయం తెలిసిందే. ఈ నియోజకవర్గం నుంచి పార్టీ అభ్యర్థిని గెలిపించడం తెలంగాణ ముఖ్యమంత్రికి ప్రతిష్టాత్మకంగా మారింది. మల్కాజ్‌గిరి, చేవెళ్లతో పాటు ప్రతి లోక్‌సభ స్థానానికి ఇద్దరు నాయకుల పేర్లు పరిశీలనలో ఉన్నట్లు కాంగ్రెస్ వర్గాలలో ప్రచారం జరుగుంతుంది. తెలంగాణలోని 17 లోక్‌సభ స్థానాల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు ద్వారా పార్టీ అధిష్టానం వద్ద మరొకసారి మెప్పు పొందేదుకు రేవంత్ రెడ్డి తన పూర్తి శక్తిని వడ్డుతారనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇదే జరిగితే రేవంత్ రెడ్డి నాయకత్వం తెలంగాణలో మరింతగా బలపడుతుంది. అందుకే సర్వశక్తులు ఒడ్డటం ఖాయంగా కనిపిస్తోంది.

# లహరి బస్సులకు భారీ స్పందన

**హైదరాబాద్, క్విక్ టుడే :**
దూర ప్రాంత ప్రయాణాల్లో సౌకర్యం కోరుకునే వారికి తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ లహరి సర్వీసులు వరంగా మారుతున్నాయి. సుఖ ప్రయాణాన్ని కోరుకునే వారు ఇప్పటి వరకు ప్రైవేట్ సర్వీసుల్ని ఆశ్రయిస్తున్నారు.దూరప్రాంత ప్రయాణాలకు ఇన్నాళ్లు ప్రైవేటు సర్వీసులను ఆశ్రయించిన వారిని ఆకట్టుకునేందుకు ఆర్టీసి ప్రయత్నాలు చేస్తోంది. ప్రైవట్ సర్వీసుల్లో ఏసీ, నాన్ఏసీ విభాగాల్లో స్లీపర్ కోచ్‌లను అందుబాటులోకి తీసుకు రావడంతో ఎక్కువ మంది వాటిని ఆశ్రయిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఆర్టీసీ సైతం ఈ మార్పును అందిపు చ్చుకోవాలని, ప్రయాణికులకు మరింత మెరు గైన సేవలను అందించేందుకు ప్రయత్నిస్తోంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలో పెద్దదైన డిపోగా పేరున్న నిర్మల్ కూడా ఇందుకు తగిన సౌకర్యాలు కల్పిస్తుంది.అధికారుల చొరవతో నిర్మల్ డిపోలో మొత్తం 10 ఆధునిక బస్సు సర్వీసులను అందుబాటులోకి తీసుకొచ్చారు. కుదుపులు లేని ప్రయాణం లహరి.. పేరిట తీసుకొచ్చిన ఈ స్లీపర్ కోచ్ బస్సులు ప్రయాణికులకు మరింత మెరుగైన అనుభూతినిస్తుంది.2 ఏసీ, 8 నాన్ ఏసీ లహరి బస్సులు ఇప్పటికే నిర్మల్ డిపోకు చేరుకున్నాయి. ఏసీ బస్సులను శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ సర్వీసులకు వినియోగిస్తున్నారు. నాన్ ఏసీ బస్సులను విజయవాడ, గుంటూరు, ఒంగోలు, కనిగిరి, పామూరు, వింజమూరు, కందుకూరు ప్రాంతాలకు నడిపేందుకు ఏర్పాట్లు చేశారు.నిర్మల్ ప్రాంతంలో ఆంధ్రా నుంచి వచ్చిన వారు పెద్ద సంఖ్యలో ఉంటారు. వీరిలో చాలా మంది ప్రయాణంలో సౌఖ్యం కోసం ప్రైవేటు స్లీపర్ కోచ్ బస్సు లను ఆశ్రయించే వారు. ఇప్పుడా అవసరం లేకుండా ఆర్టీసీనే ఆధునిక బస్సులను నడుపుతోంది.ఆధునిక పరిజ్ఞానంతో తయారైన ఈ సర్వీసుల్లో ఎలాంటి కుదుపుల్లేకుండా ఆహ్లాదకర ప్రయాణం అనుభూతి చెందొచ్చు. ఈ బస్సుల్లో 47 సీట్లుంటాయి. ఇందులో 32 సీట్లు కూర్చొని ప్రయాణించేందుకు కాగా, మిగతావి పడుకునేందుకు బెర్తుల్లాగా ఉంటాయి. బస్సు ఎక్కడ ఆగిందో తెలిపేలా స్పీకర్ అనౌన్స్మెంట్ వస్తుంది. బస్సులో రివర్స్ కెమెరాతో పాటు లోపల కూడా సీసీ కెమెరా ఏర్పాటు చేశారు.ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా పరిధిలో నిర్మల్ డిపోకు ప్రజా దరణ ఎక్కువగా ఉంటుందని ఆర్టీసీ అధికారులు వివరిస్తున్నారు.

అత్యాధునిక లహరి బస్సు సర్వీసులు సైతం 10 వచ్చాయి. వీటిని దూరప్రాంతాల ప్రయా ణికుల సౌలభ్యం కోసం సిద్ధం చేశామని డిపో మేనేజర్ ప్రతిమా వివరించారు.లహరి సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం ఉందని ఎలాంటి సమాచారం కావాలన్నా 73828 42582 నంబరులో సంప్రదించొచ్చన్నారు. ఏసీ, నాన్ ఏసీ విభాగాల్లో ఈ బస్సులు కొనసాగుతున్నాయని తెలిపారు.బస్సుల్లో ప్రయాణికుల సౌలభ్యం కోసం అన్నిరకాల ఏర్పాట్లు చేశామని, డ్రైవింగ్‌లో అనుభవం, నైపుణ్యం ఉన్నవారు బస్సులు నడుపుతుండటం వల్ల భద్రతపై మరింత భరోసా లభిస్తుందని చెబుతున్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో కామ్రేడ్స్ దారెటు..?

**హైదరాబాద్, క్విక్ టుడే :**
పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ నుంచి ఒక్కచోటైన పోటీ చేయాలని వామపక్షాలు పట్టుదలతో ఉన్నాయి. కాంగ్రెస్ కనికరిస్తే కలిసి ఒక్క సీటులో పోటీ చేస్తామని సీపీఐ అంటుంటే.. ఇండియా కూటమిలో భాగమైన తమకు పొత్తులో ఒకసీటు ఇవ్వాలని సీపీఎం అంటోంది. పొత్తు పొడవకపోయిన పోటీ తథ్యమని ఎర్రసైన్యం తెగేసి చెబుతోంది. తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో వామపక్షాల పోటీపై ఇంకా క్లారిటీ రావడం లేదు. కాంగ్రెస్‌తో కలిసి వెళ్లాలని సీపీఐ, సీపీఎం భావిస్తున్నా.. పొత్తు చర్చలు మాత్రం పొడవడం లేదు. ఇప్పటికే ఐదు స్థానాలను సీపీఐ పార్టీ కాంగ్రెస్‌కు ప్రతిపాదించి ఏదో ఒక్క సీటు ఇచ్చినా చాలంటూ చెప్పింది. తమ కలయికతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. అదే పంథాలో ఇప్పుడు పార్లమెంట్‌లోనూ కలుపుకొని వెళ్లాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. ఖమ్మం, భువనగిరి, నల్గొండ, పెద్దపల్లి, వరంగల్ స్థానాలను సీపీఐ ప్రతిపాదించింది. ఆయా పార్లమెంట్ స్థానాల్లో తమ బలప్రదర్శనకు ర్యాలీలను సైతం చేయాలని డిసైడ్ అయింది. ఇందులో ఏ ఒక్క సీటు ఇచ్చినా రాష్ట్రమంతా కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తామని సీపీఐ అంటోంది. మరో వామపక్షమైన సీపీఎం కూడా లోక్‌సభ ఎన్నికలకు తగ్గేదేలే అంటోంది. నాలుగైదు స్థానాలను పరిశీలించి బలమున్న ఏదో ఒకచోట పోటీ చేయాలని పార్టీ భావిస్తోంది. ఇటీవల జరిగిన సీపీఎం రాష్ట్ర విస్తృత సమావేశాల్లోనూ దీనిపై చర్చించారు. దేశంలో ఇండియా కూటమిలో కాంగ్రెస్‌తో కలిసి భాగస్వామిగా ఉన్నందున ఇక్కడ కలిసిపోటీ చేసే అవకాశం తమకు ఇవ్వాలని మార్క్సిస్ట్ పార్టీ అంటోంది.ఒక్క స్థానం కేటాయిస్తే మిగిలిన స్థానంలో ఇండియా కూటమి నుంచి బరిలో ఉన్న అభ్యర్థులకు సీపీఎం మద్దతు ఉంటుందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. భువనగిరి, ఖమ్మం, నల్గొండ స్థానాల్లో సీపీఎం అడుగుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో సీపీఎం పొత్తు కుదరకపోవడంతో ఒంటరిగా సీపీఎం పోటీ చేసి పరాజయం పాలైంది. ఈసారి చివరి నిమిషం వరకు ఎదురు చూసి ఒక్కసీటు కూడా ఇవ్వకపోతే పోటీ చేయాలని సీపీఎం భావిస్తోంది. ఒంటరిగా బరిలో దిగినా ఒక్క స్థానంలోనే పోటీ చేసి మిగిలిన స్థానాల్లో యథావిధిగా ఇండియా కూటమి పార్టీలకు మద్దతు ఇవ్వాలని నిర్ణయించారు. వామపక్షాలతో లోక్‌సభ ఎన్నికల్లో పొత్తుపై కాంగ్రెస్ మాత్రం నోరుమెదపడం లేదు. జాతీయ స్థాయిలోనే చర్చలు జరుగుతాయని రాష్ట్ర నేతలు చెబుతున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్‌లో లోక్ సభ సీట్లకు బాగా డిమాండ్ ఉండటంతో లెఫ్ట్ పార్టీలకు సీట్లు కేటాయించడం కాంగ్రెస్‌కు కష్టతరంగా మారింది. వరంగల్, ఖమ్మం సీట్లలో ఏదైన ఒకటి దక్కొచ్చని కామ్రేడ్లు ఆశలు పెట్టుకున్నారు.

# ఖాళీఅవుతున్న గులాబీ నేతలు

**హైదరాబాద్, క్విక్ టుడే :** తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ క్రమంగా ఖాళీ అవుతోంది. చేతిలో బెల్లం ఉన్నంత వరకే ఈగలు.. బెల్లం అయిపోతే ఈగలు ఉండవు అన్న చందంగా బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ఆ పార్టీకి వీర విధేయులుగా ఉన్న వారు కూడా ఇప్పుడు పార్టీ అధికారం కోల్పోవడంతో గుడ్‌బై చెబుతున్నారు. మొన్నటి వరకు అధికార కాంగ్రెస్‌లోకి వలసలు కొనసాగగా, పార్లమెంటు ఎన్నికల వేళ ఇప్పుడు బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి వస్తున్నారు. రెండు రోజుల వ్యవధిలో ఇద్దరు సిట్టింగ్ ఎంపీలు బీఆర్ఎస్‌ను వీడారు.పెద్దపల్లి లోక్‌సభ నియోజకవర్గ సిట్టింగ్ ఎంపీ వెంకటేశ్‌నేత నెల క్రితం బీఆర్ఎస్‌ను వీడారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో చెన్నూర్ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన ఆయన 2019లో బీఆర్ఎస్‌లో చేరి ఎంపీగా పోటీ చేసి గెలిచారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారం కోల్పోవడంతో ఆయన తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. ఢిల్లీలో పార్టీ పెద్దల సమక్షంలో హస్తం తీర్థం పుచ్చుకున్నారుతాజాగా రెండు రోజుల క్రితం నాగర్‌కర్నూల్‌కు చెందిన బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీ రాములు కూడా బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పారు. ఢిల్లీలో బీజేపీ తెలంగాణ ఇన్‌చార్జి తరుణ్ చుగ్ సమక్షంలో ఢిలీలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. దేశ ఖ్యాతి, వికసిత భారత్ లక్ష్యాన్ని, పేదరిక నిర్మూలన కోసం మోదీ చేస్తున్న పని చూసి బీజేపీలో చేరుతున్నానని రాములు తెలిపారు.జహీరాబాద్ ఎంపీ బీబీ.పాటిల్ కూడా బీఆర్ఎస్‌కు షాక్ ఇచ్చాడు. పార్టీకి గుడ్ బై చెప్పారు. పాటిల్ తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014, 2019 ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎంపీగా పోటీచేసి గెలిచారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడంతో ఆయన పార్టీకి దూరంగా ఉంటూ వస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం పార్టీకి రాజీనామా చేసి జాతీయ పార్టీ బీజేపీలో అధ్యక్షుడు జేపీ నడ్డా సమక్షంలో చేరారు.వరుసగా సిట్టింగ్ ఎంపీలు బీఆర్ఎస్‌ను వీడడం ఆ పార్టీని ఆందోళనకు గురిచేస్తోంది. ఒకవైపు వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు గెలుస్తాని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. మరోవైపు ఒక్క సీటైనా గెలిచి చూపించాలని సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఛాలెంజ్ విసిరారు. ఇంకోవైపు బీఆర్ఎస్ ముగిసిన అధ్యాయమని బీజేపీ నేతలు పేర్కొంటున్నారు. రానున్న రోజుల్లో మరో ఇద్దరు బీఆర్ఎస్ ఎంపీలు కూడా పార్టీ వీడుతారని తెలుస్తోంది. చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి ముందువరుసలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. వలసలు ఇలాగే కొనసాగితే పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు అభ్యర్థులు కూడా దొరకరన్న ప్రచారం జరుగుతోంది.

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము

అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

# నీళ్లే అజెండగా గులాబీ ప్లాన్

## అసెంబ్లీ ఎన్నికల ఓటమితో ఒత్తిడికి లోనవుతున్న బీఆర్ఎస్ ఉద్యమ నినాదంతోనే ముందుకెళ్లాలని యత్నం ప్రాజెక్టుల పరిశీలన పేరిట ప్రజాక్షేత్రంలోకి..



**హైదరాబాద్, క్విక్ టుడే :** లోక్‌సభ ఎన్నికలు ముంచుకొస్తున్న సమయంలో తెలంగాణలో రెండు జాతీయ పార్టీల కన్నా ఎక్కువగా ఒత్తిడికి గురవుతోంది భారత రాష్ట్ర సమితి. 2018లో ముందస్తు ఎన్నికలకు వెళ్లడం వల్ల ఎలాంటి ప్లస్ పాయింట్లు ఉంటాయని కేసీఆర్ అంచనా వేసుకున్నారో ఇప్పుడు.. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన మూడు నెలల్లో మళ్లీ పార్లమెంట్ ఎన్నికలు ఎదుర్కోవాల్సి రావడం అంతగా మైనస్ అవుతోంది. ఓ వైపు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి.. మరో వైపు పోటీకి సిద్ధంగా లేని పార్టీ నేతలు, బలమైన అభ్యర్థుల్ని ఎంపిక చేసుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలు ఫలించకపోవడం.. మరితం టెన్షన్‌కు గురి చేస్తున్నాయి. ఈ సమయంలో బలంగా ప్రజల్లోకి వెళ్లడానికి ఓ అజెండా కూడా కరవైంది. కానీ ..తెలంగాణ ఉద్యమంలో కీలకమైన నీళ్ల అజెండాతోనే వెళ్లాలని డిసైడయ్యారు. కాళేశ్వరం విషయంలో తాము చేసిన కృషిని తక్కువ చేస్తున్న ప్రభుత్వ వైఖరిని తప్పు పడుతూ ప్రజల్లోకి వెళ్లాలని డిసైడయ్యారు. తెలంగాణ ఉద్యమం నాటి నినాదమే నేటి ఓట్లనాదమైంది. ఉద్యమ కాలం నాటి నీళ్లు, నిధులు, నియామకాలు– నినాదం మార్మోగుతూనే ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై దశాబ్దం కావొస్తున్నా– ఉద్యమ కాలం నాటి నీళ్లు, నిధులు, నియామకాలు– నినాదం మార్మోగుతూనే ఉంది. ప్రస్తుతం తెలంగాణలో అధికార, ప్రతిపక్ష నేతల మధ్య వాటర్ వార్ ఓ రేంజ్ కి వెళ్లింది. కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలపై కాంగ్రెస్ బీఆర్ఎస్‌ను టార్గెట్‌గా చేసుకొని విమర్శలు చేస్తోంది. ఇప్పుడు అదే ప్రాజెక్టును ఆయుధంగా చేసుకొని హస్తం పార్టీపై కౌంటర్ అటాక్ ప్రారంభించింది గులాబీ పార్టీ. ఇందులో భాగంగా మార్చి 1 నుంచి చలో మేడిగడ్డ కార్యక్రమానికి పిలుపునిచ్చిన బీఆర్ఎస్.. కాళేశ్వరం సమగ్ర స్వరూపాన్ని ప్రజలకు తెలియజెప్పే ప్రయత్నాలు ప్రారంభించింది. ఇదే సమయంలో నీటి పోరు యాత్రలో భాగంగా కరీంనగర్‌లో భారీ బహిరంగ సభకు కూడా ప్లాన్ చేసినట్లుగా తెలుస్తోంది. పార్లమెంటుకు ఎన్నికలు జరగబోతున్న తరుణంలో బీఆర్ఎస్ పార్టీ ప్రాజెక్టుల సందర్శన పేరిట ప్రజాక్షేత్రంలోకి దిగనుంది. బహుశా ఎన్నికలయ్యేంత వరకు ఈ కార్యాచరణ కొనసాగుతుందని అంచనా. కృష్ణా జలాల వినియోగంపై కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఎండగడుతూ ఇటీవల నల్లగొండలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ నిర్వహించింది. కేంద్ర ప్రభుత్వ ఒత్తిళ్లకు తలొగ్గిన కాంగ్రెస్.. కృష్ణా జలాలపై హక్కులను కోల్పోయేలా చేసిందని ఆరోపించింది. ఈ విషయంలో కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ నీటి పోరు యాత్రలకు పిలుపునిచ్చింది బీఆర్ఎస్. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అత్యంత ప్రతిష్ఠాత్మకంగా కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసింది. అయితే.. ఈ ప్రాజెక్టులో కీలకమైన మేడిగడ్డ బ్యారేజీ ఎన్నికలకు ముందు కుంగిపోయిన విషయం వెలుగు చూసింది. అప్పటినుంచి రాష్ట్ర రాజకీయాల్లో ఈ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ... బీఆర్ఎస్ వైఖరిని ఎండగట్టేందుకు అసెంబ్లీలో సాగునీటి ప్రాజెక్టులపై శ్వేత పత్రం విడుదల చేసింది. 'కాళేశ్వరం ఓ విఫల ప్రాజెక్టు. బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే ఈ పరిస్థితి తలెత్తింది. కాళేశ్వరం బీఆర్ఎస్ అవినీతికి పెద్ద ప్రాజెక్ట్. ఈ విషయాన్ని ప్రజలకు తెలియజెప్పాలి' అన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మేడిగడ్డ ప్రాజెక్టును సందర్శించిన సీఎం రేవంత్‌రెడ్డి.. బ్యారేజీలోని లోపాలను ఎత్తిచూపారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంటే మేడిగడ్డ మాత్రమే కాదని, ప్రాజెక్టులో ఇది ఒక బ్యారేజీ మాత్రమేనని చెబుతోంది బీఆర్ఎస్. ఈ క్రమంలోనే మార్చి ఒకటో తేదీ నుంచి చలో మేడిగడ్డ కార్యక్రమానికి పిలుపునిచ్చింది బీఆర్ఎస్. 150 నుంచి 200 మంది బీఆర్ఎస్ ప్రతినిధులతో మేడిగడ్డను సందర్శించి... వాస్తవాలను ప్రజలకు వివరిస్తామని ప్రకటించారు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. అంతేకాదు.. తమ వెంట సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు, కాంగ్రెస్ నేతలు ఎవరైనా రావొచ్చని పిలుపునిచ్చారు. కానీ కేసీఆర్ ను తీసుకెళ్లాలని కాంగ్రెస్ కౌంటర్ ఇచ్చింది. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి కారణంగానే ఈ పరిస్థితి తలెత్తిందన్న విమర్శలు చేస్తున్న ప్రభుత్వం.. ఎలాంటి విచారణ అయినా జరుపుకోవచ్చని ప్రకటించింది బీఆర్ఎస్. మేడిగడ్డలో కొంత భాగం దెబ్బతిన్నప్పటికీ నీటిని ఎత్తిపోసే అవకాశం ఉందంటున్న గులాబీ పార్టీ.. ప్రభుత్వం దానిపై దృష్టి పెట్టాలని హితవు పలుకుతోంది. గోదావరి జలాల వినియోగంపై చేపట్టనున్న నీటి పోరు యాత్రలో భాగంగా.. మార్చి 10న కరీంనగర్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు సిద్ధమైంది. ఈ సభ ద్వారా పార్లమెంట్ ఎన్నికల ప్రచార శంఖారావాన్ని పూరించనున్నారు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. కాళేశ్వరం ప్రాజెక్టు గురించి ప్రజల్లోకి తీసుకెళ్లేలా దశలవారీ కార్యక్రమాలకు పిలుపిచ్చింది. మేడిగడ్డ తర్వాత మిగతా బ్యారేజీలు, రిజర్వాయర్లను కూడా సందర్శించేందుకు ఏర్పాట్లు చేశారు. ఎలా చూసినా బీఆర్ఎస్ ఈ సారి నీళ్లతో ఓట్ల పంట పండించాలని అనుకుంటుంది. కానీ ఆ సెంటిమెంట్ రేపడం.. అంత తేలికైన విషయం కాదు. ఎందుకంటే ఇప్పుడు తెలంగాణ స్వయం పాలనలో ఉంది.

# చత్రపతి శివాజీ స్పోర్ట్స్ క్లబ్ సేవలు అభినందనీయం

### ఉమ్మడి నల్లగొండ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మాజీ అధ్యక్షుడు కుంభం నర్సిరెడ్డి త్వరలో సీనియర్ సిటిజన్ ఫుట్ బాల్ లీగ్ పోటీలు నిర్వహణ



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 3 (క్విక్ టుడే) :**

ప్రతి ఆదివారం పట్టణంలోని మేకల అభినవ్ అవుట్డోర్ స్టేడియంలో ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు చత్రపతి శివాజీ ఫుట్బాల్ క్లబ్ ఆధ్వర్యంలో సి ఎస్ ఎల్ ఫుట్బాల్ లీగ్ నిర్వహిస్తున్నారు. ఆదివారం నిర్వహించిన సి ఎస్ ఎల్ ఫుట్బాల్ లీగ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్గొండ జిల్లా



యోగ అసోసియేషన్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షులైన కుంభం నర్సిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుంభం నర్సిరెడ్డి మాట్లాడుతూ.. గత 11 సంవత్సరాలుగా నల్గొండ జిల్లాలో చత్రపతి శివాజీ స్పోర్ట్స్ క్లబ్ పక్షాన ఎంతోమంది జాతీయస్థాయి కబడ్డీ, ఫుట్బాల్ క్రీడాకారులు తయారవుతున్నారని తెలియజేస్తూ, స్పోర్ట్స్ క్లబ్ సేవలు చిరస్మరణీయమని తెలిపారు. అనంతరం క్రీడాకారులకు అరటి పండ్లను పంపిణీ చేశారు. చత్రపతి శివాజీ స్పోర్ట్స్ క్లబ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు మాట్లాడుతూ.. ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి సి ఎస్ ఎల్ లీగ్ పోటీల్లో పాల్గొనడానికి 50 మంది క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిరంతరం సాగుతుందని తెలిపారు. రాబోయే వేసవికాలంలో సీనియర్ సిటిజన్స్ కు మరియు ఉద్యోగస్తులకు కూడా సాయంత్రం పూట ఫ్లడ్ లైట్స్ వెలుగుల్లో సీనియర్ సిటిజన్స్ ఫుట్బాల్ లీగ్ పోటీలు నిర్వహించడానికి ప్రణాళికలు ఏర్పాటు చేస్తున్నామని గిరిబాబు తెలిపారు. మాడుగుల శ్రావణ్ మాట్లాడుతూ.. క్రీడాకారులకు సేవ చేసే అవకాశం రావడం నాకు చాలా సంతృప్తినిచ్చిందని, భవిష్యత్తులో కూడా క్రీడాకారులకు సహాయ సహకారాలు అందించడానికి ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫుట్బాల్ కోచ్ మద్ది కరుణాకర్, మాడుగుల శ్రావణ్, రాచూరి గణేష్, యువ నగేష్, వెంకట సాయి, యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ నియోజకవర్గం

# సదస్సు జయప్రదం చేయండి



### దివ్యాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు పెరిక శ్రీనివాసులు

**నల్లగొండజిల్లా ప్రతినిధి. మార్చి 3.(క్విక్ టుడే) :** ఈ నెల 6వ తేదీ బుధవారం . రైల్వే ట్రాక్ పక్కన. ఐటి టవర్ ఎదురుగా జే.ఎస్.ఎమ్ గార్డెన్స్ లో జరగబోయే నల్గొండ పార్లమెంటరీ నియోజకవర్గ సదస్సు ను పార్లమెంటులోని ఏడు నియోజకవర్గాల దివ్యాంగులు సోదరులు సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సదస్సును విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు పెరిక శ్రీనివాసులు కోరారు. ఆదివారం నల్గొండ పట్టణం స్థానిక అంబేద్కర్ భవన్లో ఏర్పాటుచేసిన వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ ఆరో తారీకు జరగబోయే నల్గొండ పార్లమెంటరీ నియోజకవర్గ.సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి వికలాంగుల ఆత్మబంధువు మహా జననేత ఎమ్మార్పీఎస్ . వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని. ఈ కార్యక్రమానికి నల్గొండ ఏడు నియోజకవర్గాల్లో ఉన్న వికలాంగులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి చిలుముల జలంధర్ జిల్లా ఉపాధ్యక్షులు. వీరబోయిన సైదులు యాదవ్, జిల్లా భాస్కర్, చిట్యాల మండల అధ్యక్షులు, చిరబోయిన యాదయ్యయాదవ్, మాడుగుల పండి మండల నాయకులు పెరమల రవి. నల్గొండ మండల నాయకులు. ఏసన్న గాండ్ల విజయ్ కుమార్. పి లింగయ్య.. నగేష్. సైదులు వెంకన్న. తదితరులు పాల్గొన్నారు.

## భక్తజన సంద్రం

# కొమురవెల్లి క్షేత్రం

**చేర్యాల :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవలి శ్రీ మల్లికార్జున స్వామి వారి క్షేత్రం ఆది వారం భక్తులతోకిక్కిరిసిపోయింది. 7వ వారానికి కరీంనగర్, వరంగల్ తదితర పూర్వపు జిల్లాల నుంచి సుమారు 25వేల మంది భక్తులు మల్లన్న క్షేత్రానికి తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.ట్రాక్టర్లు,ఆటోలతో పాటు ఆర్టీసీ బస్సుల్లో భక్తులు భారీగా తం ˇలిరావడంతో క్షేత్రంలోని పార్కింగ్ స్థలాలు నిండిపోయాయి. మల్లన్న దర్శనంతో భక్తులు పులకరించిపోయారు. శనివారం రాత్రి నుంచే మొదలైన భక్తుల రాక ఆదివారం సాయం త్రం వరకు కొనసాగింది. భక్తులు కోనేటిలో పవిత్ర స్నానాలు అచరించి క్యూలైన్ల ద్వారా స్వామి వారి ఆలయానికి చేరుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## అంగవైకల్యాన్ని శాశ్వతంగా పారద్రోలేందుకు పల్స్‌పోలియో : టీటీడీ ఈవో

**తిరుమల :** సమాజం నుంచి అంగ వైకల్యాన్ని పారద్రోలేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న పల్స్‌పోలియోను విజయవంతం చేయాలని టీటీడీ ఈవో ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం దేశ వ్యాప్తంగా నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమంలో భాగంగా తిరుమల శ్రీవారి ఆలయం వద్ద ఆయన చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు.ఆయన మా ట్లాడుతూ తిరుమలలో 25 ప్రాంతాలలో పల్స్‌పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశామని వెల్ల డించారు. ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరిగే పల్స్‌పోలియో కార్యక్రమంలో భక్తులు, స్థానికులు 0 నుండి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు విధిగా పల్స్‌పోలియో చుక్కలు వేయించాలని కోరారు.

## ఘనంగా ఆయుష్మాన్ బర్త్డే వేడుకలు



**పీర్జాదిగూడ, క్విక్ టుడే :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18 వ వార్డ్ కార్పొరేటర్ శాలిని శ్రీకాంత్ గౌడ్ ఏకైక తనయుడు చిరంజీవి ఆయుష్మాన్ బర్త్డే వేడుకలు కాలనీవాసులు చాలా ఆనందంగా జరుపుకున్నారు. దిబ్బ్రి శ్రీను, సంటి గౌరయ్య, సంటి ఉపేందర్ ,సంటి రాజ్ కుమార్, చిత్తారి మల్లికార్జున్, శ్రీనివాస్ రమేష్, విజయ్ కుమార్, పార్వతీ నగర్ రోడ్ నెంబర్ 2 వాసులు స్పెషల్ గా విష్ చేశారు.

## పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్



**యాదాద్రి భువనగిరి, క్విక్ టుడే :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొని ప్రారంభించారు. ఐదు సంవత్సరల లోపు ఉన్న పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఆస్పత్రిలో వైద్యులకు సమావేశ గది కావాలని కోరగా ఆస్పత్రి ఆవరణలో భూమి పరిశీలించి నిర్మాణం చేయడానికి నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ. ఒక నెల జీతంలో నుండి ఆస్పత్రిలో వాటర్ ప్లాంట్ ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పుట్టిన ప్రతీ బిడ్డ నుండి ఐదు ఏళ్ల వరకు ఈ పోలియో చుక్కలు వేయడం వల్ల శరీర, దారుఢ్యం పెరుగుతందని, ఈ పోలియో చుక్కలు పోలియో వ్యాధిని నివారిస్తుందన్నారు. పోలియో మహమ్మారి వల్ల అనేక కుటుంబాలు అంగవైకల్యానికి గురికావడం చాలా బాధాకరమన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంగన్వాడిల ద్వారా తల్లి, బిడ్డలకు పౌష్టిక ఆహారం అందిస్తున్నారని తెలిపారు. ఆస్పత్రిలో ఉన్న విద్యుత్ సమస్య ను కూడా అధికారుల తో మాట్లాడి సమస్య పరిష్కరిస్తారని తెలిపారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న పేద మహిళ ను ఆదుకున్న సన్ రైజ్ ట్రస్ట్





**ఘట్ కేసర్, మార్చి 3 క్విక్ టుడే :** ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు ఆపదలో ఉన్న పేదలను ఆదుకోవటమే లక్ష్యంగా సన్ రైజ్ చారిటబుల్ ట్రస్ట్ నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షుడు వై. సుందర్ రావు తెలిపారు. ఘట్ కేసర్ మున్సిపల్ ఎన్ ఎఫ్ సీ నగర్ లోని ట్రస్ట్ కార్యాలయంలో యాదాద్రి భువనగిరి జిల్లా మక్త అనంతరం గ్రామానికి చెందిన టైలర్ డొంకెన రాజు గౌడ్ భార్య కవిత గత కొన్ని రోజులుగా గుండె జబ్బుతో పాటు కిడ్నీ, ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతుంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చికిత్స తీసుకునేందుకు బాధపడుతున్నాడంతో ట్రస్ట్ సభ్యుల విజ్ఞప్తి మేరకు మీ ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు తెలిపారు. ఆర్థికంగా పేదలై ఆరోగ్య పరంగా ఇబ్బందులు పడుతున్న ప్రతి ఒక్కరిని ట్రస్ట్ ఆదుకుంటున్నట్లు తెలిపారు. ట్రస్ట్ అందించే ఆర్థిక సహాయాన్ని తమ వంతు సహాయంగా ట్రస్టు సభ్యులు ప్రతినెల అందజేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి ఎం శ్రీకాంత్, సభ్యులుబి సోమయ్య, ఎం దేవేందర్, డి ఐలయ్య, జి బంగారు బాబు, ఎం సాంబశివరావు, ఏం మల్లికార్జున రావు, టి కృష్ణ, బి మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నందన వనం పార్క్ లో

# రన్స్ పోటీ



**పీర్జాదిగూడ, క్విక్ టుడే :** అంతర్జాతీయ ఉమెన్స్ డే సందర్భంగా రాచకొండ రన్నర్స్ డైరెక్టర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నందన వనం పార్క్ లో 21కే,10కే,5కే రన్ నిర్వహించారు. పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి పాల్గొని రన్ ప్రారంభించారు. ఆరోగ్యం పై అవగాహన కల్పించడానికి ఈ రన్స్ నిర్వహిస్తున్నామని,హైదరాబాద్ వెస్ట్ సైడ్ కొంత అవగాహన ఉన్నపటికీ ఈస్ట్ సైడు లేదు,మహిళల ఆరోగ్య సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఈ రన్ నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు.కాబట్టి అందరూ ఆరోగ్యం పై శ్రద్ధ ఉంచాలని కోరారు.రన్ లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ సర్టిఫికేట్,మెడల్ తో సత్కరించారు. రన్ కు సహకరించి స్పాన్సర్ చేసిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

(మొదటి పేజీ తరువాయి)

## పదేండ్ల తర్వాత పేదోళ్ల కండ్లలో ఆనందం చూస్తున్నాం

ఉచిత విద్యుత్ వినియోగదారులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ గత పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇంటిని నిర్మించి పేదలకు పంచలేదని, ఒక్క రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. కానీ మేం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 4 గ్యారెంటీలను అమలు చేస్తున్నాం, మరో వారంలో ఐదో గ్యారెంటీ అమలు చేయబోతున్నాం. ఇప్పటికే 25 వేలమంది నిరుద్యోగులకు ఉద్యోగాలిచ్చాం. గ్రూప్-1 నోటిఫికేషన్ ఇచ్చాం, మెగా డీఎస్సీ ఇచ్చాం. 200 లోపు యూనిట్లు వాడుకునే పేదలందరికి జీరో బిల్లులు ఇచ్చి మా పరిపాలన సమర్థతను నిరూపించుకున్నామని మంత్రి చెప్పారు. అంతేకాదు.. రాబోయే రెండేండ్లలో ఎస్ఎల్బీసీని పూర్తి చేసి నల్లగొండ జిల్లాకు త్రాగు, సాగునీటి కష్టాలు లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. అంతకు ముందు నల్లగొండ పట్టణంలోని మాన్యం చెల్క, హైదర్ ఖాన్ గూడా, రహమత్ నగర్ లో జీరో విద్యుత్తు బిల్లుల వినియోగదారుల ఇంటికి వెళ్లిన మంత్రి.. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకం గురించి అడిగి తెలుసుకున్నారు. మంత్రి రాకతో ఆనందం వ్యక్తంచేసిన లబ్ధిదారులు గత ప్రభుత్వంలో తాము ఎదుర్కొన్న కష్టాలను ఏకరువుపెట్టారు. గృహజ్యోతి ద్వారా ఉచిత విద్యుత్తు, బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు మహిళల కష్టాలను తీర్చుతున్నాయని తమ ఆనందాన్ని మంత్రితో పంచుకున్నారు. గృహజ్యోతి లబ్ధిదారులైన వి. కోటమ్మ, షబానాలను.. ఇంతకు ముందు కరెంటు బిల్లు ఎంత వచ్చేదని మంత్రి కోమటిరెడ్డి అడగగా.. గతంలో తాము రూ. 700 నుంచి రూ. 1000 రూపాయల దాక కరెంటు బిల్లులు చెల్లించేవారమని ఇప్పుడు ఒక్క రూపాయి కట్టాల్సిన అవసరం లేకపోవడం సంతోషం కలిగిస్తుందని మంత్రికి వివరించారు. అంతేకాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన పథకాలు మహిళల కష్టాలను తీర్చుతున్నాయని వారు హర్షం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఏంటో ప్రత్యక్షంగా చూస్తున్నామని లబ్ధిదారులు తమ సంబరాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి తెలియజేశారు. అనంతరం తిప్పర్తి, కనగల్ లో మాట్లాడిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మార్చి 1 నుండి అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం కింద జీరో





విద్యుత్ బిల్లులు రావడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని 90 రోజుల్లోనే అమలు చేస్తున్నామని తెలిపారు. ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు వాడుకుంటున్న అర్హులైన పేద వారికి విద్యుత్ బిల్లుల మాఫీ చేశామని, 500 రూపాయలకు ఎల్పీజీ సిలిండర్ వంటివి ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. మార్చి 11 నుండి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే కార్యక్రమాన్ని యుద్ధప్రతిపాదికన చేపట్టనున్నామని ఆయన తెలిపారు. సొంత స్థలం ఉన్న అర్హులకు 5 లక్షల రూపాయలు ఇవ్వబోతున్నాం. ఇంటి స్థలం లేని వారికి ప్రభుత్వమే మామిళ్ళ గూడెంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతీ నియోజకవర్గానికి మూడు నుంచి ఐదువేల ఇండ్లను నిర్మిస్తామని చెప్పారు. వేల కోట్ల రూపాయల బకాయిలు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని మంత్రి తెలిపారు.

కనగల్ లో జరిగిన సమావేశంలో.. మీరు పండగలకు, పెండ్లిళ్లకు పోయినప్పుడు బస్సుల్లో టికెట్ తీసుకుంటున్నారా అని మహిళల్ని అడగగా... లేదని వారు బదులిచ్చారు. రాష్ట్రంలో మహిళలంతా ఎలాంటి ఛార్జీలు చెల్లించకుండా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారని, ఉచిత విద్యుత్తు ద్వారా ఇంటి ఖర్చుల భారాన్ని తగ్గించామని, రూ. 500 గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా వంటింటి కష్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం పంచుకుంటుందని మంత్రి తెలిపారు. 3 నెలల్లో మాన్యం చెల్కలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ కు కొత్త భవనాన్ని నిర్మిస్తామని తెలిపారు. చదువుకున్న పిల్లలకు ఉద్యోగాలు ఇస్తున్నామని, ఇవేకాదు, రాబోయే రోజుల్లో ప్రతీ ఇంటికి సంక్షేమాన్ని చేర్చుతామని తేల్చిచెప్పారు. ప్రతిపక్షాలకు ఇవేవి మింగుడు పడటం లేదని.. లేనిపోని ఆరోపణలు చేస్తూ కాలం వెల్లదీస్తున్నాయని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ అందించే ఉచిత విద్యుత్తు వెలుగుల్లోని ఆత్మీయతను ప్రతిపక్ష పార్టీలు జీర్ణించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ తల్లి సోనియమ్మ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని ఆయన తేల్చిచెప్పారు. రాబోయే ఇరవై యేండ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని అన్నారు. అంతకు ముందు నల్లగొండలోని ఆర్య సమాజ్ ఆవరణలో నల్లగొండ జిల్లా ఆర్య సమాజ్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంత్రిని సమాజ్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.

## ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పకుండా వేయించాలి

### అంగవైకల్యం కలగకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులది

### రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 3 (క్విక్ టుడే) :** ఐదేళ్ల లోపు పిల్లలు పోలియో వ్యాధి దారిన పడకుండా ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలు వేయించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని మాన్యం చెల్క అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలో 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పోలియో వ్యాధి బారినపడిన పిల్లలకు అంగవైకల్యం సంభవిస్తుందని అందువల్ల అంగవైకల్యం బారిన పడకుండా పిల్లలను రక్షించుకునేందుకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అన్నారు . ఐదు సంవత్సరాలలోపు చిన్నారుల తల్లిదండ్రులు వారి పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో భాగంగా నల్గొండ జిల్లాలో సుమారు 1,61,925 మంది ఐదు సంవత్సరాలు లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగిందని, ఇందుకుగాను 981 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయడమే కాకుండా, 3,924 మంది ఉద్యోగులను పోలియో చుక్కలు వేసేందుకు నియమించడం జరిగిందని, నూటికి నూరు శాతం 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసేలా



చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లోని మురికివాడలు, గ్రామీణ ప్రాంతాలు, ఫ్యాక్టరీలు, రైల్వే స్టేషన్లు,బస్టాండ్ల వద్ద చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని కోరారు. అంతకుముందు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. ఈ కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన ,మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండలరావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి ,జిల్లా ఇమ్యునైజెషన్ అధికారి డాక్టర్ జమీర్, జిజిహెచ్ సూపరింటిండెంట్ డాక్టర్ నిత్యానంద,, ఎం సి హెచ్ పి ఓ డాక్టర్ అరుంధతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆగని రైతు నిరసనలు: మార్చి 6న ఢిల్లీ చలో, 10న దేశ వ్యాప్త రైల్ రోకోకు పిలుపు



న్యూఢిల్లీ: మద్దతు ధర సహా పలు డిమాండ్ల సాధన కోసం రైతు సంఘాలు తమ నిరసనలను కొనసాగిస్తున్నాయి. మార్చి 6న ఢిల్లీలో నిరసన ప్రదర్శనల్లో పాల్గొనాలని రైతులు సంఘాలు కోరాయి. అంతేగాక, మార్చి 10న దేశ వ్యాప్తంగా రైల్ రోకో చేపట్టాలని రైతు సంఘాలు పిలుపునిచ్చాయి. రైతు సంఘాల నేతలు సర్వన్ సింగ్ పంధేర్, జగ్జీత్ సింగ్ దాల్లేవాల్ ఇటీవల ఘర్షణలో మృతి చెందిన రైతు స్వగ్రామం బల్లోహ్‌లో మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న నిరసన కేంద్రాల వద్ద రైతుల ఆందోళనను మరింత ఉధృతం చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించే వరకూ ఉద్యమాన్ని కొనసాగిస్తామని నేతలు చెప్పుకొచ్చారు. ప్రస్తుతం శంభు, ఖానౌరీ సరిహద్దు పాయింట్ల వద్ద జరుగుతున్న ఆందోళనకు పంజాబ్, హర్యానా రైతులు మద్దతు కొనసాగిస్తుండగా.. మార్చి 6న ఇతర రాష్ట్రాలకు చెందిన రైతులు, రైతు కూలీలు రాజధాని ఢిల్లీకి చేరుకుని నిరసనలో పాల్గొనాలని రైతు సంఘాలు నిర్ణయించాయని కిసాన్ మజ్దూర్ మోర్చా(కేఎంఎం) నేత సర్వన్ సింగ్ తెలిపారు.

## కాంగ్రెస్‌పై వ్యతిరేకత.. బీజేపీతోనే పోటీ

### ఎంపీ అభ్యర్థుల ఎంపికపై కేసీఆర్ కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ మధ్య పోటీ ఉంటుందన్నారు మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్. తెలంగాణ భవన్‌లో కరీంనగర్ నియోజకవర్గ నేతలతో ఆయన ఆదివారం సమావేశమయ్యారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ నేతలు హరీశ్ రావు, వినోద్ కుమార్, గంగుల కమలాకర్, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికలకు పార్టీ కార్యాచరణ, అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. మండల స్థాయిలో పార్టీ సమావేశాలు పెట్టుకోవాలని సూచించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో త్వరలో బస్సుయాత్రలు చేద్దామని పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ మధ్యే పోటీ ఉంటుందన్నారు.ఈ క్రమంలోనే సెంటిమెంట్‌గా వస్తున్న కరీంనగర్ ఎస్ఆర్ఆర్‌కాలేజీ గ్రౌండ్స్‌లో మార్చి 12న సభకు ఏర్పాట్లు చేయాలని బీఆర్ఎస్‌అధ్యక్షుడు కేసీఆర్‌పార్టీ శ్రేణులకు సూచించారు. కరీంనగర్‌పార్లమెంటు స్థానంలో బీఆర్ఎస్‌గెలవబోతోందని జోస్యం చెప్పారు. అతికొద్ది రోజుల్లోనే కాంగ్రెస్‌ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని అన్నారు. రైతులు రోడ్లు ఎక్కే పరిస్థితి వచ్చిందని తెలిపారు.బీఆర్ఎస్‌తోనే మేలు జరుగుతుందనే చర్చ రాష్ట్ర ప్రజల్లో మొదలైందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. శాసనసభ ఎన్నికల ఫలితాలు పట్టించుకోవద్దని నేతలకు దిశానిర్దేశం చేశారు. నేతలంతా కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్‌షోలు నిర్వహించాలని కేసీఆర్ తెలిపారు. ఇందులో ఆయన స్వయంగా పాల్గొనున్నట్లు తెలిపారు. కాగా, సోమవారం బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## లేబర్ అధికారుల ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి

### పెండింగ్ క్లెయిమ్స్ వెంటనే విడుదల చేయాలి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 3 (క్విక్ టుడే) :** నూతన ప్రభుత్వం కార్మిక శాఖను సమీక్షించి లేబర్ అధికారుల ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. ఆదివారం సుందరయ్య భవన్లో తెలంగాణ కమ్మరి వడ్రంగి కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నల్గొండ పట్టణ కమిటీ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన సత్తయ్య మాట్లాడుతూ శాఖలో నూతన నియామకాలు లేక కార్మికులకు అందాల్సిన సంక్షేమ పథకాలు సకాలంలో విచారణ చేసి క్లెయిమ్స్ విడుదల కాక వందలాది దరఖాస్తులు పెండింగ్లో ఉంటున్నాయని అన్నారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు కార్డులు రెన్యువల్ ,కుటుంబ సభ్యుల చేర్పింపు, ప్రసూతి ,వివాహ కానుకలు కార్మికులకు అందజేయడంలో జరుగుతున్న జాప్యాన్ని ప్రభుత్వం నివారించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న భవన నిర్మాణ ముడి సరుకుల ధరల వలన పనులు కోల్పోతున్న రోజువారి అడ్డా కూలీలను సంక్షేమ బోర్డు ద్వారా నమోదు చేసుకొని సగం కూలి ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ కమ్మరి వడ్రంగి కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పట్టణ అధ్యక్షుడు సలివోలు సైదాచారి అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు బై రోజు ఆంజనేయులు, కోశాధికారి కావునపల్లి సురేష్, సహాయ కార్యదర్శి గడగోజు సైదాచారి, ప్రచార కార్యదర్శి గడగోజు శ్రీనివాసచారి, సభ్యులు విశ్వనాధుల ఈశ్వర చారి, రత్నాచారి, మదనాచారి, భాస్కరాచారి, పోలోజు రవి, విశ్వనాధుల శ్రీనివాసచారి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో భానుడి ప్రతాపం.. రానున్న 5 రోజులు పెరగనున్న ఉష్ణోగ్రతలు




**హైదరాబాద్ :** తెలంగాణలో వచ్చే ఐదు రోజులు భానుడు తన ప్రతాపాన్ని చూపించనున్నట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతాయని చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలో సాధారణం కంటే అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.తెలంగాణలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఎండాకాలం ప్రారంభానికి ముందే.. సూర్యుడు మంట పుట్టిస్తున్నాడు. మార్చి మొదటి వారంలోనే వేడి విపరీతంగా పెరిగింది. రాష్ట్రంలోని సగం జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 37 డిగ్రీల సెల్సియస్‌ను దాటుతున్నట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. రాష్ట్రంలో అత్యధికంగా సిద్ధిపేట, ములుగు, వనపర్తి జిల్లాల్లో 39 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది.సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్, ఖమ్మం జిల్లా మధిర, జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం, నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి, ములుగు జిల్లా తాడ్వాయి మండలాల్లో 38.9, భద్రాద్రి జిల్లా పాల్వంచ మండలంలో 38.7 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇదిలా ఉండగా.. రాత్రిపూట ఉష్ణోగ్రతలు కూడా సాధారణం కన్నా ఎక్కువగా నమోదవుతున్నాయి. ఆదివారం నుంచి గురువారం వరకు ఐదు రోజులపాటు ఎండల తీవ్రత కొనసాగే సూచనలు ఉన్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది.ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు సూచిస్తున్నారు. అత్యవసరమైతేనే బయటకు రావాలని.. ఎండ నుంచి రక్షణనిచ్చే దుస్తులు ధరించాలని చెబుతున్నారు. నీళ్లు ఎక్కువగా తాగాలని.. శరీరం డీహైడ్రేషన్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

## తెలంగాణలో 'కల్లు బార్లు'

మహబూబ్‌నగర్: రాబోయే రోజుల్లో రాష్ట్రంలో 'కల్లు బార్లు' ఏర్పాటు దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహబూబ్‌నగర్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి మంత్రి పొన్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. ఇప్పుడున్న పరిస్థితుల్లో వివిధ కులవృత్తులు మారుతున్నాయన్నారు. నేటికాలంలో అన్ని రకాల వ్యాపారాల తీరు మారుతోందని, వాటితో పాటు గీత కార్మికుల కులవృత్తిని ఆధునీకరించుకునే అవసరం ఉందన్నారు. రాబోయే రోజుల్లో "కల్లు బార్లు" ఏర్పాటు చేసుకునే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. ప్రకృతిపరంగా వచ్చే పానీయాన్ని



కల్తీ లేకుండా గౌరవప్రదంగా అమ్మే విధంగా చర్యలు చేపడతామమని మంత్రి పొన్నం తెలిపారు. నేడు తెలంగాణకు ప్రధాని మోడీ: ఆ జిల్లాల్లో వేల కోట్ల అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నేటికి 90 రోజులైందని, ఇప్పటికే ఆరు గ్యారంటీలను అమలు చేసినట్లు మంత్రి పొన్నం చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 20 కోట్ల మంది మహిళలు ఆర్టీసీలో ఉచితంగా ప్రయణం చేశారన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే, కేంద్రంలోనూ మన రాష్ట్రం నుంచి పార్లమెంట్ సభ్యులు ఉండాల్సిన అవసరం ఉందని మంత్రి పొన్నం పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పొన్నం పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పాలనలో ఉమ్మడి మహబూబ్?నగర్ జిల్లా వివక్షకు గురయ్యిందని విమర్శించారు. జిల్లాలో పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని మంత్రి పొన్నం వ్యాఖ్యానించారు. మరో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. రాబోయే ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక అర్హత కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులకు లేదన్నారు. గడిచిన శాసనసభల్లో లక్ష కోట్లు అప్పు మాత్రమే ఉందని ప్రజలను తప్పుదోవ పట్టించారని మండిపడ్డారు. ఏడాదికి రూ.60 వేల కోట్ల రూపాయల వడ్డీతో కలుపుకొని, రూ.8 లక్షల కోట్ల అప్పు చేశారని మంత్రి ధ్వజమెత్తారు.

## తిరుమలలో శ్రీవారి హుండీ ఆదాయం ఎంతంటే?



**తిరుమల :** తిరుమలభక్తుల రద్దీ కొనసాగుతుంది. వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో 29 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు 12 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని ఆలయ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 70,422 మంది భక్తులు దర్శించుకోగా 30,867 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 3.60 కోట్లు వచ్చిందన్నారు.తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో మూడవ రోజు ఆదివారం కపిలేశ్వరస్వామివారు కామాక్షి అమ్మవారి సమేతంగా సోమస్కందమూర్తిగా భూత వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. వాహనసేవ ఆలయం నుంచి మొదలై కపిలతీర్థం రోడ్, అన్నారావు సర్కిల్, వినాయక నగర్ క్వార్టర్స్, హరేరామ హరేకృష్ణ గుడి, ఎన్‌జీవో కాలనీ, అలిపిరి బైపాస్ రోడ్ మీదుగా తిరిగి ఆలయానికి చేరుకుంది.అనంతరం ఆలయంలో స్నపన తిరుమంజనం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో దేవేంద్ర బాబు, ఏఈవో సుబ్బరాజు, సూపరింటెండెంట్ భూపతి, టెంపుల్ ఇన్స్ పెక్టర్లు రవికుమార్, బాలకృష్ణ, భక్తులు పాల్గొన్నారు .

## ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన రవాణా శాఖ మంత్రి



**హైదరాబాద్ :** రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లాలో ఓ కార్యక్రమానికి వెళ్తుండగా ఆయన హైదరాబాద్ నుంచి షాద్ నగర్ వరకు ఆర్టీసీ బస్సులో ఆకస్మికంగా ప్రయాణించారు. బస్సులో ప్రయణిస్తున్న ప్రయాణికులతో ముచ్చటించారు.మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు అందుతున్న ఉచిత ప్రయాణం.. ప్రయాణం వల్ల ఆదా అవుతున్న డబ్బులు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. బస్సుల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులు పలు సమస్యలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.
త్వరలోనే మరో వెయ్యి కొత్త బస్సులు వస్తున్నాయని ఎవరికి ఇబ్బందులు ఉండవని హామీ ఇచ్చారు. మంత్రి ఆసాంతం నిలబడే ప్రయాణించడం విశేషం. మంత్రి వెంట దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కూడా ఉన్నారు.

## పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి : మంత్రి కోమటిరెడ్డి



**నల్లగొండ :** 5 సంవత్సరాల లోపు పిల్లలు పోలియో వ్యాధి దారిన పడకుండా ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలు వేయించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపు నిచ్చారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం అయన నల్లగొండ జిల్లా కేంద్రంలోని మాన్యం చెల్క అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలోచిన్నారులకు పోలియో చుక్కలను వేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పోలియో వ్యాధి బారినపడిన పిల్లలకు అంగవైకల్యం సంభవిస్తుందని అందువల్ల అంగవైకల్యం బారిన పడకుండా పిల్లలను రక్షించుకునేందుకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అన్నారు.
ఐదు సంవత్సరాలలోపు చిన్నారుల తల్లిదం డ్రులు వారి పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు.పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో భాగంగా నల్గొండ జిల్లాలో సుమారు 1,61,925 మంది ఐదు సంవత్సరాలు లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టిందన్నారు. ఇందుకుగాను 981 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయడమే కాకుండా, 3,924 మంది ఉద్యోగులను పోలియో చుక్కలు వేసేందుకు నియమించినట్లు మంత్రి తెలిపారు.

## రాష్ట్రంలో భానుడి ప్రతాపం.. రానున్న 5 రోజులు చెమటలు కక్కాల్సిందే!



**హైదరాబాద్ :** రాష్ట్రంలో వేసవి ప్రారంభం కాకముందే.. ఎండలు మండి పోతున్నాయి. మార్చి మొదటి వారంలో వేడి విపరీతంగా పెరిగింది. రాష్ట్రంలోని సగం జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రత 37 డిగ్రీల సెల్సియస్‌ను దాటింది. రానున్న 5 రోజులు ఉష్ణోగ్రతలు పెరగనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.దీంతో ఎండలు మరింత దంచికొట్టే అవకాశం ఉంది. సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు పెరగనున్నాయి. దీంతో పగటి వేళలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిం చారు. కాగా, ఎల్‌నినో ప్రభావంతో ఈ వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది.ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఉత్తర కర్ణాటకతో పాటు మహారాష్ట్ర, ఒడిశాలోని అనేక ప్రాంతాల్లో సాధా రణం కంటే ఎక్కువ రోజులు వేడిగాలులు వీసే అవకాశాలున్నాయని తెలిపింది. మార్చి-మే మధ్య కాలంలో దేశంలో అనేక చోట్ల సాధారణం కంటే గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలున్నాయని భారత వాతావరణశాఖ గతంలోనే హెచ్చరించిన విషయం తెలిసిందే.

## 33 మంది సిట్టింగ్ ఎంపీలకు సీట్లు నిరాకరించిన బీజేపీ




**న్యూఢిల్లీ:** కేంద్రంలో మరోసారి అధికారమే లక్ష్యంగా బీజేపీ ముందుకు సాగుతున్నది. సుదీర్ఘ కసరత్తుల అనంతరం 195 మందితో తొలి జాబితాను ప్రకటించింది. అందులో ప్రధాని మోదీ మంత్రివర్గంలోని 34 మందికి మరోసారి అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. అయితే మొదటి జాబితాలో 33 మంది సిట్టింగ్‌లకు టికెట్లు నిరాకరించింది. వారిలో మాజీ మంత్రి హర్షవర్ధన్‌తోపాటు ఎప్పుడూ వివాదాల్లో ఉండే సాధ్వి ప్రగ్యా ఠాకూర్, ప్రస్తుత మంత్రులు మీనాక్షి లేఖి, జాన్ బర్లా కూడా ఉన్నారు.ఢిల్లీలో ప్రకటించిన ఐదు స్థానాలకుగానూ నలుగురు సిట్టింగ్ కొత్తవారు.


# వన్య ప్రాణుల సంరక్షణకు అందరు సహకరించాలి : మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్ :** ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న పర్యావరణ మార్పులను దృష్టిలో పెట్టుకుని, వన్యప్రాణుల మనుగడ, రక్షణ చర్యలపై అవగాహన కల్పిస్తూ ప్రతి యేటా మార్చి 3 న ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం జరుపుకుంటున్నామని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం( (మార్చి3) సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సాంకేతిక అభివృద్ధి, కొత్త ఆవిష్కరణలను వన్యప్రాణుల రక్షణ కోసం వాడాలనే సంకల్పంతో ఈ యేడు ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవాన్ని (వరల్డ్ వైల్డ్ లైఫ్ డే) జరుపుకుంటున్నామని చెప్పారు.జీవ వైవిధ్యం, అన్ని ప్రాణుల మనుగడే సమతుల్యమైన ప్రకృతికి జీవనాధారం. అభివృద్ధి పేరిట అడవులు, ఇతర జంతుజాలం పట్ల మనుషుల వైఖరిలో విపరీతమైన మార్పులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో వన్యప్రాణుల మనుగడపై తీవ్ర ఒత్తిడి చోటు చేసుకుంటుందని తెలిపారు.మనతో పాటు రానున్న తరాలకు కూడా నివాసయోగ్యమైన పరిసరాలు కావాలంటే అన్ని జీవరాసుల మనుగడ, సహజీవన సూత్రాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు.అలాగే మనుషుల నిర్లక్ష్యంతో జరుగుతున్న అటవీ అగ్నిప్రమాదాలను నివారించాలి. అటవీ మార్గాల్లో ప్రయాణాల్లో ప్రతి ఒక్కరూ అప్రమత్తతతో వ్యవహరించాలి. ఎండాకాలం జంతువులు, పక్షుల నీటి వసతికి వీలైనంతగా అందరూ సహకరించాలన్నారు. అటవీ నేరాల అదుపుకు, వన్యప్రాణుల వేట, స్మగ్లింగ్ నివారణకు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించాలని పిలుపునిచ్చారు.

# స్నేహసంతసానికి సాంకేతిక సంతకం వాట్సాప్

**హైదరాబాద్ :** గడికోసారి ఫోన్ అందుకున్నా అలా ఫోన్ అందుకున్న ప్రతిసారీ ముఖ కవళికల్లో ఆకస్మికంగా మార్పులు చోటు చేసుకున్నా.. ఆ వచ్చింది వాట్సాప్ సందేశమని అంచనాకు రావొచ్చు. పరిగడపున పచ్చిగంగైనా ముట్టకముందే 'గుడ్ మార్నింగ్' మెసేజ్‌తో మొదలయ్యే వాట్సాప్ చాటింగ్ జర్నీ.. లేట్‌నైట్ 'గుడ్‌నైట్' మేసేజ్‌తో గానీ పూర్తవ్వదు. ఈ తరం మనిషితో వాట్సాప్ అంతగా మమేకమైంది. మనసు నొచ్చుకుంటే ఓ స్టేటస్, ఎవరైనా మెచ్చుకుంటే మరో స్టేటస్.. ఇలా మనిషి జీవితానికి వాట్సాప్ అద్దం పడుతున్నది. ఈ సందేశాల పరంపరలో చేసే చిన్న తప్పిదం.. సందేహాల వలయంలో పడదోస్తుంది. అలా కావొద్దంటే ఈ విషయాలు తెలుసుకోండి.. స్నేహసంతసానికి సాంకేతిక సంతకం వాట్సాప్. భావోద్వేగా లను పంచుకునేందుకు ఎమోజీలు, అభిమానాన్ని చాటుకునేలా ఇమేజ్‌లు, వాయిస్ మెసేజ్‌లు పంపే సౌలభ్యం, రికార్డింగ్ గోల లేకుండా వాయిస్ కాల్స్ చేసుకునే వీలు, గ్రూప్‌గా జట్టుకట్టే వెసులుబాటు, గ్రూప్‌గా వీడియోకాల్స్ చేసుకునే సౌకర్యం.. ఇన్ని అవకాశాలకూ ఆలవాలం వాట్సాప్. ఈ సందేశాల పరంపరకు అడ్డుకట్ట వేస్తుంటారు స్కా మర్లు.మోసాలు.. రకరకాలువాట్సాప్ యాప్ ఇన్‌స్టాల్ చేయగానే.. టూ-ఫ్యాక్టర్ ఆథెం టికేషన్ చేయడం తప్పనిసరి. రీలాగిన్ అయ్యే సందర్భంలోనూ టూ-ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ అవసరం. ఈ సమయంలో వాట్సాప్ నుంచి వినియోగదారులకు ఆరు అంకెల వెరిఫికేషన్ కోడ్ వస్తుంది. దాని ద్వారా లాగిన్ అవ్వొచ్చు! వినియో గదారుడు అభ్యర్థించకుండానే వెరిఫికేషన్ కోడ్ వచ్చిందంటే ఎక్కడో తేడా జరిగిందని ఊహించాలి. ఎవరో మీకు తెలియకుండా మీ వాట్సాప్ అకౌంట్‌ను యాక్సెస్ చేసే ప్రయత్నం చేస్తు న్నారని అనుమానించాలి. ఎట్టి పరిస్థితుల్లో మీకు వచ్చే వెరిఫికేషన్ కోడ్‌ను ఎవరితోనూ షేర్ చేసుకోకండి. అనాలోచితంగా ఎవరికైనా పంపితే.. మీ వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం వాటిల్లే ప్రమాదం ఉంటుందని గుర్తుంచుకోండి.కొందరు ఫ్రాడ్‌స్టర్లు వాట్సాప్ అకౌంట్ యాక్సెస్ చేయకుండానే వినియోగదారుల వ్యక్తిగత ప్రతిష్ఠను దిగజార్చే చర్యలకు పాల్ప డుతుంటారు. సెలెబ్రిటీలు, రాజకీయ నాయకులు, ఉన్నతా ధికారులు, పోలీసులు ఇలా సమాజంలో గౌరవించే స్థానంలో ఉన్న వ్యక్తుల పేర్లు, ప్రొఫైల్ ఫొటోలతో వాట్సాప్ అకౌంట్ క్రియేట్ చేసి.. సామాన్యులను బురిడీ కొట్టించే ప్రయత్నం చేస్తారు. సదరు సందేశాలు ఆయా వ్యక్తులే పంపు తున్నారని భావిం చి స్పందిస్తే పరిస్థితులు ఎక్కడికైనా దారితీయొచ్చు. ఫేక్ ప్రొఫైల్ అని తెలియక నిజమైన వ్యక్తులను నిందించే ప్రమాదం ఉంది. దీనివల్ల ఆ ప్రముఖుల వ్యక్తిగత ప్రతిష్ఠ కూడా దెబ్బ తింటుంది.వాట్సాప్ గోల్డ్, హయ్యర్ లెవల్, ఫీచర్ రిచ్ వెర్షన్ అనీ నయా వెర్షన్లు అందుబాటులో ఉన్నాయంటూ కొందరు సందేశాలు పంపుతుంటారు.



దీనిని ప్రముఖులు ఉపయో గిస్తుంటారనీ, మీరూ ఇన్‌స్టాల్ చేసుకోవాల్సిందిగా లింక్‌లు పంపుతుంటారు. వాటిని క్లిక్ చేయడం వల్ల మీ ఫోన్‌లోకి మాల్‌వేర్ చొరబడే ప్రమాదం ఉంది. ఇలాంటి అప్‌డేటెడ్ వెర్ష న్లు ఉన్నాయని ఎవరైనా సందేశం పంపితే ఆ నంబర్లను బ్లాక్ చేయడం ఒక్కటే మార్గం.అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఆన్‌లైన్ మార్కెటింగ్ సంస్థలు, సూపర్‌మార్కెట్ల నుంచి ఆఫర్ వచ్చిందని కొందరు మెసేజ్‌లు పంపుతుంటారు. కూపన్ రాగానే పంపింది ఎవరో చూడకుండా లింకులు క్లిక్ చేశామో.. అసలుకే ఎసరొస్తుంది.రొమాన్స్ స్కామ్‌లకు వాట్సాప్ వేదికగా నిలుస్తున్నది. అందమైన యువతి వాట్సాప్‌లో హాలో! అని మెసే జ్ పెట్టగానే.. పరిచయం లేని వ్యక్తితో మనకెందుకు అను కోకపోయారో భారీ మూల్యం చెల్లించకతప్పదు. 'హాయ్!'తో మొదలయ్యే ఈ సందేశాల పరంపర ఒకరోజు అతివ వలలో చిక్కే వరకు వెళ్తుంది. అవతలి వ్యక్తి ఒక్కో వలువ తీసే కొద్దీ.. ఇవతలి వ్యక్తీ విలువలు కోల్పోయి అదే పని చేస్తూ పొంగిపోతాడు.కాల్ అయిపోయాక..
ఇందాకటి వీడియో కాల్ రికార్డు చేశామనీ, తాము అడిగినన్ని డబ్బులు ఇవ్వకపోతే మీ బండారం బయటపెడతామని బెదిరిస్తారు. వాటికి ఒక్కసారి లొంగిపోయామా ఖాతా ఖాళీ అయ్యే వరకు వేధింపులు కొన సాగుతూనే ఉంటాయి. పరిచయం లేని వ్యక్తి అతి చనువుగా, అనుచితంగా మెసేజ్‌లు చేస్తే.. వెంటనే బ్లాక్ చేయడం శ్రేయస్కరం.
ఇలా వాట్సాప్ వారధిగా సైబర్ నేరగాళ్లుమోసాలకు పాల్పడుతూ వినియో గదారులను చిక్కుల్లో పడేస్తున్నారు. వాళ్ల ఉచ్చులో చిక్కకుండా ఉండటం మన విజ్ఞత మీదే ఆధారపడి ఉంటుంది.

# ఒక్కో ఇంటికి రూ.వెయ్యి విలువైన కరెంటు ఉచితంగా ఇస్తున్నాం : మంత్రి పొన్నం

**హైదరాబాద్:** హైదరాబాద్ అమీర్‌పేటలో గృహజ్యోతి పథకాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. మీటర్ రీడింగ్ తీసి జీరో బిల్లులను మహిళలకు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తున్నామని వెల్లడించారు. ఒక్కో ఇంటికి రూ.వెయ్యి విలువైన కరెంటును ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు. విపక్షాలు నిర్మాణాత్మకమైన సలహాలు ఇవ్వాలని, అనవసరమైన విమర్శలొద్దని సూచించారు. ఈ నెల 11న ఇందిరమ్మ ఇండ్లతోపాటు మిగతా వాగ్దానాలు పూర్తిచేస్తామని చెప్పారు. అంతకుముందు ఆయన చింతల్ బస్తీలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా గృహ జ్యోతి పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి గత నెల 27న ప్రారంభించిన విషయం తెలిసిందే. తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి నెలకు 200 యూనిట్లు వినియోగించే గృహ విద్యుత్ కనెక్షన్లకు ఉచిత విద్యుత్ వర్తింపజేస్తున్నారు. జారీ చేసిన జీరో బిల్లులో వినియోగించిన కరెంటుకు ఎంత చార్జీ అయిందో పేర్కొంటున్నారు. ఆ తర్వాత గృహజ్యోతి సబ్సిడీ కింద ఆ మొత్తాన్ని మైనస్‌గా చూపిస్తూ నెట్ బిల్ అమౌంట్ జీరోగా చూపిస్తున్నారు.



# దూసుకుపోతున్న డొనాల్డ్ ట్రంప్.. మరో మూడు రాష్ట్రాల్లో నిక్కీ హేలీపై ఘన విజయం

**వాషింగ్టన్:** రిపబ్లికన్ పార్టీ తరఫున అమెరికా అధ్యక్ష ఎన్నికల రేసులో డొనాల్డ్ ట్రంప్ దూసుకుపోతున్నారు. ఇప్పటికే తన ప్రత్యర్థి, భారత సంతతికి చెందిన నిక్కీ హేలీని ఆమె సొంతరాష్ట్రంలోనే ఓడించి ఊపుమీదున్న ట్రంప్.. మరోసారి విజయాల పరంపరను కొనసాగించారు. ప్రైమరీ ఎన్నికల్లో భాగంగా మిచిగాన్, ఇడాహో, మిస్సోరీ రాష్ట్రాల్లో శనివారం ఓటింగ్ జరిగింది. వాటిల్లోనూ హేలీపై ఆయన పైచేయి సాధించారు. ట్రంప్ దాదాపు 98 శాతం అంటే 1575 ఓట్లతో



గెలుపొందగా, నిక్కీకి 36 ఓట్లు మాత్రమే వచ్చాయి.
ఇప్పటివరకు అయోవా, న్యూ హాంప్‌షైర్, నెవాడా, యూఎస్ వర్జిన్ ఐలాండ్స్, మిచిగాన్, మిస్సోరీ, ఇడాహో, సౌత్ కరోలినా, నార్త్ కరోలినాలో విజయాలతో అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో ట్రంప్ ముందంజలో ఉన్నారు. వచ్చే మంగళవారం మరో 15 రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగనున్నాయి. వీటిలో మెజార్టీ స్థానాల్లో గెలిచినట్లయితే.. వచ్చే జులైలో ఆయనను రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా అధికారికంగా ప్రకటించనున్నారు.